హక్కుల సాధకుడు అంబేద్కర్

మాజీఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

నందిగామటౌన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమానత్వపు హక్కు సాధనకు అహర్నిశలు కృషి చేశారని నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు కొనియాడారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీసెంటర్, ముక్కపాటినగర్‌లోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ నేడు పాలకుల స్వార్థ రాజకీయాల కారణంగా భారత రాజ్యాంగ విలువలను సైతం కాపాడుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాధికారం లేకుండా ఏఒక్క మౌలిక సమస్య పరిష్కారం కాదని భావించిన అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణం ద్వారా దళిత, బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు మహ్మద్ మస్తాన్, మంచాల చంద్రశేఖర్, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరుమామిళ్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాకాలపాటి కిరణ్, నాయకులు మన్నెం దాసు, పాములపాటి రమేష్, రామిరెడ్డి సీతయ్య, షేక్ జాఫర్, స్టాలిన్, విజయలక్ష్మి, విజయ, పోతురాజు, న్యాయవాది పింగళి లక్ష్మీనరసింహారావు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే సౌమ్య..

నందిగామరూరల్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనతోపాటు అణగారిన వర్గాల హక్కుల సాధనకు పోరాడారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద ఎమ్మెల్యే నివాళులర్పించారు. గాంధీసెంటరు, ముక్కపాటి కాలనీలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజన సేవాసమితి ఆధ్వర్యంలో..

గాంధీసెంటరులో బహుజన సేవాసమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు హాజరై బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్‌తో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులను సత్కరించారు. సేవాసమితి జిల్లా అధ్యక్షుడు పత్తిపాటి సూర్యం, స్నేహ క్లబ్ జిల్లా గవర్నర్ కెజెడ్ఎస్ కుమార్, ముతావలి ఖాజామొహిద్దీన్, కోట దేవదాసు, పెసరమల్లి శేఖర్, మన్నం దాసు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

గాంధీ సెంటరులోని అంబేద్కర్ విగ్రహానికి యూటీఎఫ్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, నాయకులు చిన్నం నరసింహారావు, రామారావు, వెంకటాద్రి, చార్లెస్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా నందిగామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందా వజ్రయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాలేటి సతీష్, అనిల్, వెంకటేశ్వరరావు, శ్యాంబాబు, రవిబాబు పాల్గొన్నారు. ఎస్టీయూ కార్యాలయంలో ఆసంఘ నాయకులు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని కంచికచర్ల మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఈఓపీఆర్డీ బొజ్జగాని శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెంటెంట్ ఆనందకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బోనగిరి రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పోలీసులు పూలమాలలువేసి నివాళులర్పించారు.

యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ..

స్థానిక అంబేద్కర్‌నగర్, సంజీవ్‌నగర్‌కు చెందిన అంబేద్కర్ యూత్ కమిటీసభ్యులు 300 బైక్‌లతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్‌కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బర్రె ఉదయ్‌కిరణ్, కవి రచయిత తంగిరాల సోనీ, నాయకులు బర్రె శంకర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, ప్రముఖ న్యాయవాది మందా వజ్రయ్య ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ సెంటర్‌లో అంబేద్కర్ జయంతిని నిర్వహించి, ఘనంగా నివాళులర్పించారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొలుసు రమాదేవి, ఎంపీడీఓ ఎస్.రాంబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిట్టేల, వత్సవాయి, మక్కపేట, పోలంపల్లి, పెద్దమోదుగపల్లి గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు ఆయా గ్రామాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు.

వీరులపాడు మండలంలో...

వీరులపాడు: మండలంలో బీఆర్ అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్దాపురం సచివాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ కోటేరు లక్ష్మి, సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఉపసర్పంచ్ బవిరిశెట్టి లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ఆవుల ప్రసాద్, మాజీ చైర్మన్ కోటేరు సత్యనారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జుజ్జూరులో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ రమావత్ కోటి, వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ షహనాజ్ బేగం, పూలా రాంబాబు, షేక్ నాగుల్‌మీరా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బార్ అసోసియేషన్ హాలులో..

నందిగామ బార్ అసోసియేషన్ హాల్‌లో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నండ్రు బాబువిద్యాసాగర్, న్యాయవాదులు మట్టా ప్రసాద్, కన్నెకంటి జీవరత్నం, పివి నరసింహారావు, బొందలపాటి రామకృష్ణ, అద్దంకి మణిబాబు, విజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జగ్గయ్యపేట మండలంలో...

జగ్గయ్యపేట: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బూదవాడలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర బూడిద నరసింహారావు అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. గౌరవరంలో పార్టీ నాయకులు అన్నాబత్తుల శ్రీనివాసరావు, కందుల నర్సిరెడ్డి, మండదపు జగదీష్, ఆదూరి కిషోర్, మల్లేశ్వరరావు, వెంకట శివసుధీర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి సిబ్బంది పూల మాలలు వేసి నివాళులర్పించారు. బండిపాలెం, గండ్రాయి, పోచంపల్లి, ధర్మవరప్పాడుతండ గ్రామాల్లో నాయకులు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: ప్రపంచమే గర్వించదగిన మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వైఎస్సార్ సీపీ ఎంపీపీల సంఘ రాష్ట్ర అధ్యక్షులు మార్కపూడి గాంధీ కొనియాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక టౌన్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, నియోజకవర్గ ఎస్సీసెల్, ట్రేడ్ యూనియన్, వాణిజ్య విభాగం అధ్యక్షులు కీసర లోకేశ్వరరావు, మెండెం రామారావు, దేరంగుల శ్రీనివాసరావు, నాయకులు కాకాని హరి, తమ్మిశెట్టి సోమయ్య, జక్కులూరి దేవదాసు, కోలా రామారావు, దారా వెంకటేశ్వరరావు, గుడిమెట్ల శంకర్, జంగం కాళేశ్వరరావు, వెంకటేష్ ఉన్నారు.

పంచాయతీ కార్యాలయం వద్ద...

పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి సర్పంచి వేల్పుల పద్మకుమారి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యదర్శి కె.శ్యామ్ , సిబ్బంది పాల్గొన్నారు. టౌన్ సెంటర్‌లో యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యురాలు జంగం వీరమ్మ, ఏఎస్ఐ నాగేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కర్ల కోటేశ్వరి పాల్గొన్నారు. అనిగండ్లపాడులో అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి పెంటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు యానాల సురేష్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కనకపూడి భాస్కరరావు నివాళులర్పించారు.

అంబేద్కర్‌పై స్వార్థ రాజకీయాలు తగవు..

జయంతిపురం (జగ్గయ్యపేట): రాజ్యాంగ నిర్మాతగా బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పైన కూటమి ప్రభుత్వం స్వార్థ రాజకీయం చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. జయంతిపురంలోని అంబేద్కర్ విగ్రహానికి సోమవారం రాత్రి ఆయన పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం తన్నీరు మాట్లాడుతూ విజయవాడ నడిబొడ్డున గత వైఎస్సార్ సీపీ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం ప్రాంగణాన్ని ప్రైవేటుపరం చేసేందుకు చంద్రబాబు సర్కారు కుట్రచేస్తోందని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాలతో అంబేద్కర్ విగ్రహ ప్రాంగణాన్ని ప్రైవేట్‌పరం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న యత్నాలను ఇప్పటికే ప్రజా, పౌరహక్కుల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఇకనైనా ఇటువంటి చర్యలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించినవారిలో గ్రామపార్టీ కన్వీనర్ మాడవత్ నరసింహారావు, ఎస్టీ సెల్ విభాగ అధ్యక్షుడు బాణావత్ రాజు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ విభాగం సెల్ నాయకులు, శామ్యూల్, బద్దూనాయక్, మాజీ సర్పంచ్ మల్లికార్జునరావు, నాయకులు పాండు, బాలాజీ, నాగేశ్వరరావు, సైదా, మహిళా విభాగం అధ్యక్షురాలు భూక్యా సీత తదితరులు పాల్గొన్నారు.

ఆయా పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో...

జగ్గయ్యపేట అర్బన్: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతిని సోమవారం జగ్గయ్యపేట పట్టణంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. క్రిస్టియన్‌పేట, ఇందిరాకాలనీ, సత్యనారాయణపురంలోని అంబేడ్కర్ విగ్రహాలకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. రైతుబజారు, ఆనందసాయి ఆలయం, క్రిస్టియన్‌పేట వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీవీఆర్ నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద కేవీపీఎస్ నాయకుడు, న్యాయవాది జె.వెంకట్రావు, నాయకులు నివాళులర్పించారు. రైతుబజారు, ఆనందసాయి ఆలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు వారు పూలమాలలు వేసి వాళులర్పించారు. ఆనంద సాయి ఆలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి గోర్‌బాయ్ సేవాసంఘం అధ్యక్షుడు లాహోరి బద్దూనాయక్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాసు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బార్ అధ్యక్షుడు అన్నెపాగ సుందర రావు, న్యాయవాదులు సత్యశ్రీనివాసరావు, ఎం.గోపినాథ్, డి.నాగేశ్వరరావు, ఎం.ఆంజనేయులు, పి.రామారావు, శోభతోరణి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



ముక్కపాటినగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నేతలు



తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నందిగామ ఎమ్మెల్యే సౌమ్య



పెద్దాపురంలో నివాళులర్పిస్తున్న వీరులపాడు ఎంపీపీ కోటేరు లక్ష్మి, ఉద్యోగులు



కంచికచర్లలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, ఉద్యోగులు



పెనుగంచిప్రోలులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ గాంధీ, రామారావు, కోటేశ్వరరావు తదితరులు



పేటలో బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య, నాయకులు



అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పెనుగంచిప్రోలు సర్పంచ్ పద్మకుమారి, సిబ్బంది



గౌరవరంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సామాజిక న్యాయం కోసం అంబేడ్కర్ కృషి



పేట రైతుబజారు అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు

జగ్గయ్యపేట అర్బన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల స్ఫూర్తితో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాలనను కొనసాగించారని వైఎస్సార్ సీపీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి పట్టణంలోని రైతుబజారు, ఆనందసాయి ఆలయం, బలుసుపాడు రోడ్ క్రిస్టియన్‌పేట వద్దనున్న అంబేడ్కర్ విగ్రహాలకు తన్నీరు నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు లేకుండా అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. గత వైఎస్సార్ సీపీ పాలన అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా సాగిందని గుర్తుచేశారు.



నందిగామలో అంబేద్కర్ విగ్రహ వద్ద నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు



నందిగామలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీఎమ్మెల్యే జగన్‌మోహనరావు, నేతలు



కంచికచర్ల పోలీసుస్టేషన్‌లో నివాళులర్పిస్తున్న ఎస్ఐ బోనగిరి రాజు, పోలీసులు



వత్సవాయిలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ కొలుసు రమాదేవి, ఎంపీడీఓ రాంబాబు



చిల్లకల్లులో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది

నాయకులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



రాజీవ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

వీరులపాడు: అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు తమ్మిశెట్టి రాజీవ్‌కుమార్‌ను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు సోమవారం పరామర్శించారు. జుజ్జూరులోని రాజీవ్ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ రిపోర్టులు పరిశీలించి ధైర్యం చెప్పారు. రాజీవ్ త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు. అనంతరం అల్లూరులో మాతృవియోగంతో బాధపడుతున్న పార్టీ పోలింగ్ బూత్ కన్వీనర్ నవులూరి నటరాజ్‌ను డాక్టర్ జగన్‌మోహనరావు పరామర్శించారు. వారి కుటుంబసభ్యులకు తనప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నాయకులు మహ్మద్ మస్తాన్, కోటేరు సూర్యనారాయణరెడ్డి, షఫ్తక్ నాగుల్ మీరా, చిరుమామిళ్ల శ్రీనివాసరావు ఉన్నారు.

బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ



జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోని జగనన్న కాలనీలో వైఎస్సార్ సీపీ పేట పట్టణ అధ్యక్షుడు వట్టెం మనోహర్ వితరణతో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని తన్నీరు నాగేశ్వరరావు, మనోహర్ ఆవిష్కరించారు. అనంతరం వారు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, నాయకులు, కార్యకర్తలు, అంబేడ్కర్ అభిమానులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



కంచికచర్ల: ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలు ఆ సమాచారాన్ని అగ్నిమాపక కేంద్ర సిబ్బందికి తెలియజేయాలని సర్పంచి వేల్పుల సునీత సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక ఫైర్‌స్టేషన్ వద్ద సోమవారం ఆమె జెండా ఊపి ప్రారంభించారు.కరపత్రాలను పంపిణీచేశారు. సర్పంచి మాట్లాడుతూ మహిళలు వంట చేసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వంట పూర్తయిన వెంటనే గ్యాస్ స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. వేసవిలో అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫైర్ అధికారి టి.శ్రీనివాసరావు, సిబ్బంది కె.ప్రవీణ్‌కుమార్, కె.జయరాం, జి.శేఖర్‌బాబు ఎం.శ్రీనివాసరావు, ఎం.అశోక్, షేక్ తాజుద్దీన్, బి.సంజయ్‌వర్మ, జి.రాజశేఖర్, జి.వి.నర్సయ్య, షేక్ సుభాని, ఎస్.శ్రీనివాస్, జి.జీవన్ పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో సోఈనెల 20 వ తేదీ వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్మీ కంపోస్టుతో ఎన్నో ప్రయోజనాలు



నందిగామరూరల్: వర్మికంపోస్టు ఎరువులు వినియోగించడం ద్వారా అన్నిరకాల స్థూల, సూక్ష్మ పోషక పదార్థాలు కావాల్సిన మోతాదులో మొక్కకు లభ్యమవుతాయని సర్పంచ్ చెరుకూరు హైమారావు, కార్యదర్శి ఖాసీం పేర్కొన్నారు. తొర్రగుడిపాడులోని చెత్త సంపద తయారీ కేంద్రంలో తయారు చేసిన వర్మికంపోస్టు ఎరువును సోమవారం రైతులకు విక్రయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కిలో రూ.20 చొప్పున 55కిలోల ఎరువును విక్రయించినట్లు తెలిపారు. అంతకుముందు పంచాయతీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామనాయకులు చెరుకూరు నరసింహారావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



పరిటాల(కంచికచర్ల): పరిటాల వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు యద్దనపూడి కృష్ణారావు, యద్దనపూడి గాంధీ సోమవారం పరిటాలలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశభవిష్యత్‌కు పునాదులు చేశారని కొనియాడారు. ఎంపీపీ స్కూల్ సమీపంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి 500మందికి మజ్జిగ, నిమ్మరసం పంపిణీ చేశారు. కార్యక్రమంలో యద్దనపూడి విజయారావు, సంపత్‌కుమార్, పీ సునీల్, ప్రీతి, రత్నకుమారి, రాజారోహన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార ప్రాధాన్యంపై బాలింతలకు అవగాహన



పెనుగంచిప్రోలు: పౌష్టికాహార పక్షోత్సవాల సందర్భంగా సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయా గ్రామాల్లోని గర్భిణులు, బాలింతల ఇళ్లను సందర్శించారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు రెండేళ్ల వయస్సు వచ్చే వరకు వెయ్యిరోజులపాటు వారి ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవడమే గృహసందర్శన కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని గర్భిణులు, బాలింతలకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సువర్చల, జయలక్ష్మి, సునీత, రాజ్యలక్ష్మి, విమల, ధనలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్టు

మునునూరు: మండలంలోని చిల్లబోయినపల్లిలో సారా విక్రయిస్తున్న పామర్తి శేఖర్‌ను అదుపులోకి తీసుకుని ఐదు లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు నూజివీడు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.మస్తానయ్య సోమవారం తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నూజివీడు ఎక్సైజ్ ఎస్సైలు వై.ఈశ్వరరావు, ఎం.ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ దాడులు చేసినట్లు చెప్పారు. దాడిలో నూజివీడు సిబ్బంది పాల్గొన్నారు.